


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు 02


# చట్ట ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం





... గత ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా కిన్ని పంట పోలాలు,నివాస ప్రాంతాలు ముంపుకు గురి ... భూసేకరణ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వం కేటాయించిన ప్రకారం పరిహారం కేటాయింపు ... అసలైన పట్టేదారులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది ... రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత విద్యుత్ రేషన్ కార్డులు .... రాష్ట్ర కార్మక,ఉపాధి శిక్షణ,కార్మాగార,గనుల భూగర్మ శాఖా మంత్రి గడ్డం వికేకానంద

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హత కలిగిన ముంపు బాధితులు అందరికీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కోటపల్లి మండలం బబ్బెర చెలక, దేవులవాడ గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హులైన బాధితులు అందరికీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందు 36 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని 11 వేల కోట్ల రూపాయల వరకు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 25 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతంలో 55 వేల ఎకరాల ఆయకట్టు భూమిలో రైతులు అధిక దిగుబడితో పంట సాగు చేసేవారని, భూములు కోల్పోయే పరిస్థితి ఉండేది కాదని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా బ్యాక్ వాటర్‌తో పంట పొలాలు, కొన్ని నివాస ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు ఎంతో నష్టపోయారని తెలిపారు. ముంపు బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని, ఈ చర్యతో పాటు గత ప్రభుత్వ లోటుపాట్లను సరి చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముంపు బాధితుల సంక్షేమంలో భాగంగా ఇప్పటి వరకు 10 కోట్ల రూపాయలు కేటాయించి అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వం కేటాయించిన ప్రకారం లబ్ధిదారులకు పరిహారం



అందించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా అసలైన పట్టేదారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన మిగతా వారికి సైతం పరిహారం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక ప్రజా ప్రయోజనకర పథకాలను అమలు చేయడంతో పాటు మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తూ స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ముంపు బాధితులందరికీ పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని భూములకు అవార్డు జారీ చేయడం జరుగుతుందని, డిసెంబర్ 18, 19 తేదీలలో అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. భూ సంబంధిత వివాదాలలో రాజీ అయిన వారికి నిబంధనల ప్రకారం చెల్లింపులు జరుగుతాయని, లేని పక్షంలో సంబంధించిన అవార్డు మొత్తమును సంబంధిత కోర్టులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 33 కోట్ల రూపాయలలో 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 5 కోట్ల రూపాయలు పి.డి. ఖాతాలో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన ముంపు బాధితులందరికీ పరిహారం అందించడం జరుగుతుందని, బాధితులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

అడవి పందుల దాడిలో

## పంట పొలం ధ్వంసం

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 12 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మేడం పల్లి గ్రామ సమీపంలో గల తోకల గంగన్న అనే రైతు ఎకరం పొలం లో అడవి పందులు బీభత్సవం సృష్టించి, పంటను ధ్వంసం చేసినవి. చేతికి అందిన పంట నాశనం కావడంతో చేసేదేమి లేక రైతు లబోదిబోమంటున్నాడు. పంట బాధితుడికి ప్రభుత్వము, ఫారెస్ట్ అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని మేడం పల్లి రైతులు కోరుతున్నారు.



---

## ఓటు చోరితోనే బిజెపికి అధికారం

### - ఆడే గజేందర్

**నేరడిగొండ అక్టోబర్ 12 సూర్య మేజర్ న్యూస్.**

ఓటు చోరీ తోనే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోనికి వచ్చిందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడగజేందర్ అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఓటు చోరీని ప్రజలకు స్పష్టంగా వివరించాలని పార్టీ శ్రేణులకు ఆడే గజేందర్ పిలుపునిచ్చారు. ఓటు చోరీ ని ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఓటు సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆడే గజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ డిక్లరేషన్ను సంతకాల ద్వారా తెలియజేయాలని అలాగే ప్రజలను సైతం చైతన్యపరిచి ఈ ఓటు చోరీపై సంతకాలను సేకరించాలని ఈ సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## భాజపా లోకి పలువురి చేరిక

**కాగజ్ నగర్, అక్టోబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జెండాగూడలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దహెగాం మండలంలోని కొత్మీర్ గ్రామపంచాయతీ పరిధిలో గల జెండగూడ



గ్రామంలో ఈ రోజు నక్క రోజు ఆదివారం శ్రీకాంత్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వానాకాలం ముగిసినందున వెంటనే ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు. విడతలవారి అర్హులైన వాళ్లందరికీ ప్రభుత్వ ఇండ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామ సమీపంలో గల ఒర్రె పై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జెండగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## డీసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన రాజుర సత్యం

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 12 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం డీసీసీ అధ్యక్ష



పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, నాయకులు విజేందర్ తదితరులు ఉన్నారు.

## పురుగుమందు తాగి యువకుని ఆత్మహత్య

**నేరడిగొండ, అక్టోబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని వడూరు గ్రామానికి చెందిన కడారి వినోద్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడూరు గ్రామానికి చెందిన కడారు వినోద్ ఫర్టిలైజర్ షాప్ లో పనిచేస్తున్నాడు. ఆయన



గత మూడు రోజుల నుండి పనికి వెళ్లకపోవడంతో తండ్రి కడారు రవి అతని భార్య ఎందుకు పనికి వెళ్లడం లేదని మందలించడంతో ఎవరికీ చెప్పకుండా పంట చేనులోకి వెళ్లి పోయాడు. ఎంతవరకు కొడుకు రాకపోవడంతో ఆయన కొరకు గాలించగా పంట చేనులో పురుగు మందు తాగి పడి ఉన్నాడు. వెంటనే ఆయనను 10 అంబులెన్స్ లో బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో చనిపోయాడు. నా కొడుకు వినోదు ఆత్మహత్యపై ఎలాంటి అనుమానాలు లేవని, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

## ఇచ్చోడ ఏంఐఏం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఇచ్చోడ, అక్టోబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
ఇచ్చోడ మండల ఏం.ఐ.ఏం పార్టీ నూతన కార్యవర్గాన్ని అదివారం రోజున ఎన్నుకున్నారు.ఆదిలాబాద్ ఏంఐఏం టౌన్ ప్రెసిడెంట్ నజీర్ హైమద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఏంఐఏం పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షునిగా షేక్ జావిద్, జనరల్ సెక్రటరీగా షేక్ సజీద్, ట్రెజరర్ గా సుఫియాన్, జాయింట్ సెక్రటరీలుగా షేక్ ఆర్షద్, షేక్ ఆథర్, అఫ్రోజ్, సదీఖ్ లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ.. మండలంలో ఏంఐఏం పార్టీ బలోపితం కోసం కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున పోరాడుతామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నజీర్ హైమద్ ఘనంగా సన్మానించారు.




## డిసిసి రేసులో దయానంద్

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 12 సూర్య మేజర్ న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ ఆదివారం రోజు డిసిసి అధ్యక్ష పదవి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ కష్టకాలంలో కూడా ఇతను పార్టీని వీడకుండా ఉన్నాడు. ఎంఎల్ఏ ఎలక్షన్లలో



పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డాడు. ఇతను కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖానాపూర్ నియోజకవర్గం వ్యక్తి కావడంతో, ఇతనికి డిసిసి పీఠం దక్కే అవకాశం మెండుగా కనిపిస్తుంది. అలాగే బీసీ నినాదం బలంగా వినిపిస్తున్న ఈ రోజుల్లో, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినా దొనికేని దయానంద్ వైపు కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఈయనకు డిసిసి పదవి కేటాయిస్తే కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని పనిచేసిన వారికి పదవులు వరిస్తాయి అనే సందేశం కార్యకర్తలకు పంపినట్టు అవుతుందని, అలాగే జిల్లాలో ఉన్న ఏకైక ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఒక పదవి కేటాయించినట్లు అవుతుందని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. గతంలో ఖానాపూర్ ప్రాంతానికి చెందిన పైడిపల్లి రవీందర్ రావు డిసిసి అధ్యక్షులుగా పని చేసినారు. ఆయన తర్వాత మళ్లీ ఈ ప్రాంతానికి చెందిన ఎవరికి డిసిసి అధ్యక్ష పదవి రాలేదు. ఈసారైనా ఖానాపూర్ ప్రాంతానికి చెందిన బిసి వ్యక్తికి డిసిసి అధ్యక్ష పదవి కేటాయించాలని పలువురు కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నాయకులు యూసుఫ్ ఖాన్, స్వప్నిల్ రెడ్డి, జంగిలి శంకర్, రాజు నాయక్, వీరేష్, నిట్టె రవి లు కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్న దొనికేని దయానందుకే డిసిసి అధ్యక్ష పదవి కేటాయించాలని బలమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడీల వేతనాలు పెంచాలి

**రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలి-కరుణ కుమారి**

**తెలంగాణ అంగన్వాడి టీచర్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిలి**

**శ్రీరాంపూర్ అక్టోబర్ 12 సూర్య మేజర్ న్యూస్:**
అంగన్వాడీల వేతనాలు 18 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తక్షణమే వేతనాలు పెంచాలని ఇతర హామీలు అమలు చేయాలని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కరుణ కుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడిల సమస్యలను




పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజుల సమ్మె చేస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్వాడీలకు తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు హెల్పర్కు 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు లక్ష రూపాయలు ఆయాకు 50 వేలు మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అన్నారు. అంగన్వాడి లపై పనిబారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. గ్రామస్థాయిలో అన్ని రకాల పనులు అంగన్వాడీల చేత చేయిస్తూ అంగన్వాడీలను నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. అంగన్వాడి సెంటర్కు గుడ్లు నాణ్యత లేకుండా వస్తున్నాయని, సొంత భవనాలు నిర్మించాలని కోరారు. గత ప్రభుత్వం జారీ చేసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు సంబంధించిన జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతున్నారని దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అందడం లేదని అన్నారు. గత 50 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్లుగా ఆయాలుగా పనిచేస్తున్న నేటికీ గౌరవ వేతనం పొందుతూ వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంటి అద్దెలు కూరగాయల బిల్లులు గ్యాస్ బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, రామడుగు లక్ష్మణ్ సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి, మేకల దాసు ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి, కలిందర్ అలీ ఖాన్, భూపతి రమాదేవి, కుసుమ, సురేఖ, తిరుమల, వేంపల్లి అరుణ, శారద, శంకరమ్మ, శైలజ, పద్మ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబానికి పలువురి పరామర్శ

**మందమర్రి, అక్టోబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
ఇటీవల తన తండ్రిని కోల్పోయిన మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బొలిశెట్టి కనకయ్య కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. తన తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా, ఆదివారం దశదిన కర్మను పురస్కరించుకొని మండలానికి చెందిన పలువురు ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్టణం, మండలంలోని అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తరలివచ్చి నివాళులు అర్పించారు.



## సస్పెన్షన్కు గురైన ఎఫ్ఆర్ఓ, ఎఫ్బిఓ

**విధుల్లో నిర్లక్ష్యం ఇంధనపల్లి ఎఫ్ఆర్ఓ**

**బంగారు తండా ఎఫ్బీవో సస్పెన్షన్**

**జన్నారం, అక్టోబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అభియోగంతో ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ శ్రీధర చారి తో పాటు బంగారు తండా బీట్ ఆఫీసర్ ప్రణయ్ రెడ్డి లను సస్పెన్షన్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జన్నారం అటవీ డివిజన్ ఇంధన్ పల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ పరిధిలోగల బంగారు తండా బీట్ లో ఇటీవల విలువైన సుమారు 20 టేకు చెట్లు



నరికివేతకు గురి కావడంతో మంచిర్యాల్ ఫ్లయింగ్ స్క్వాడ్ తో విచారణ జరిపించారు. స్క్వాడ్ చేసిన విచారణలో సుమారు నాలుగు లక్షల విలువచేసే టేకు చెట్లు నరికి వేశారని విధుల్లో స్థానిక ఎఫ్బిఓ ప్రణయ్ రెడ్డి నిర్లక్ష్యం వహించడంతోనే చెట్లు నరికివేతకు గురైనట్లు తేలడంతో బీట్ ఆఫీసర్ ప్రణయ్ రెడ్డిని ఈనెల 10న మంచిర్యాల్ జిల్లా అటవీ సంరక్షణ అధికారి శివ్ ఆశీస్ సింగ్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు స్థానిక ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు. అదేవిధంగా రేంజ్ పరిధిలో ఇన్ని విలువైన చెట్లు నరికివేతకు గురైతే క్రింది స్థాయి సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేయకపోవడంతో నిర్లక్ష్యం వహించారని అన్ని కోణాల నుంచి విచారణ జరిపించిన నివేదిక ఆధారంగా ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ శ్రీధర చారి నీ హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి సువర్ణ ఆదివారం సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని కవ్వాల్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ అధికారి శాంతారామ్ ఫోన్ లో తెలిపారు. శ్రీధర చారి ఆసిఫాబాద్ జిల్లాలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ రేంజ్ ఆఫీసర్ పదోన్నతిపై జూలై 6న ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతి పొంది 4 నెలలు గడవకముందే శ్రీధర చారి పై సస్పెన్షన్ వేటుపడటం చర్చనీయాంశమైంది.



## ఆర్థిక సహాయం అందజేస్తున్న తోటి సహచరులు

**అనారోగ్యంతో బాధపడుతున్న**

**గల్ఫ్ కార్మికుని కి 30 వేల ఆర్థిక సహాయం**

**జన్నారం, అక్టోబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామంలోని సోన్నాయిల మహేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం అందుకున్న కిష్టాపూర్ గల్ఫ్ కార్మికులు ఆ గ్రామ కమిటీ తరఫున ఆదివారం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న తోటి సహచరున్ని ఆదుకోవడమే తమ సంఘ అభిమతం అన్నారు. అందజేసిన వారిలో సంఘం గౌరవాధ్యక్షులు అంక మహేష్, వ్యవస్థాపకులు మామిడిపల్లి సంపత్, జిల్లా ఇన్చార్జి పెట్టం రమేష్, అధ్యక్షులు కుదురుపాక రాజన్న, ఉపాధ్యక్షులు అట్టెం రవి, ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

